# Job Chart of Academic Monitoring Officer (A.M.O.)

## I. శిక్షణలు (Trainings)

- ❖ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులు, నూతనంగా నియమించబడిన ఉపాధ్యాయుల శిక్షణ అవసరాలు గుర్తించడం - శిక్షణా కార్యక్రమాల రూపకల్పన చేయడం - నిర్వహించడం.
- ❖ విద్యావాలంటీర్లు, పార్టుటైం ఇన్‌స్ట్రక్టర్స్, కే.జి.బి.వి., సి.ఆర్.టి.లు, STC, Madarsa Instructors శిక్షణావసరాలు గుర్తించడం - శిక్షణా కార్యక్రమాల రూపకల్పన చేయడం, నిర్వహించడం.
- ❖ మండల రిసోర్స్ పర్సన్‌లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, మండల విద్యాధికారులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుల శిక్షణ అవసరాలు గుర్తించడం, శిక్షణా కార్యక్రమాల రూపకల్పన చేయడం, నిర్వహించడం.
- ❖ వివిధ రకాల శిక్షణలు నిర్వహించడానికి స్థాయిల వారీగా (జిల్లా, డివిజన్, మండలం, పాఠశాల సముదాయాలు) రిసోర్స్ పర్సన్‌లను గుర్తించడం - వారికి శిక్షణ నిర్వహించడం, వారిచే ఆయా స్థాయిలలో నిర్వహించబడేలా చూడడం.
- ❖ కంప్యూటర్ సహాయక విద్య అమలులో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించడం.
- ❖ వృత్తిపర అభివృద్ధికి వివిధ స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు రూపకల్పన చేయడం - నిర్వహించడం.
- ❖ విద్యార్థుల అభ్యసన స్థాయిలు పెంపొందించుటకు అమలు పరిచే కార్యక్రమాలు / సామగ్రి వినియోగం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమ మాడ్యూల్స్ తయారీకి కార్యశాలలు నిర్వహించడం. శిక్షణకు ముందుగానే మాడ్యుళ్ళు పంపిణీకి సిద్ధంగా ఉంచడం - మాడ్యుళ్ల వినియోగం గురించి శిక్షణార్థులకు మార్గదర్శకాలు జారీచేయడం.
- ❖ విద్యా విషయక కార్యశాలలు, సెమినార్లు నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, నిర్వహించడం.

## II. మానిటరింగ్(Monitoring)

- నెలలో కనీసం 20 రోజులు సందర్శనకు వెళ్ళడం.
- ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ట్రైబల్ వేల్ఫేర్ మరియు ఇతర ప్రభుత్వ యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు (నెలలో కనీసం పది పాఠశాలలు) సందర్శించడం. ఉపాధ్యాయులకు అకడమిక్ గైడెన్స్ అందించడం.
- మండల వనరుల కేంద్రాలు, పాఠశాల సముదాయాలు (School Complexes) సందర్శించడం, రికార్డులు, రిజిష్టర్లు పరిశీలించి నిర్వహణకు సూచనలు, సలహాలు అందజేయడం.
- నెలలో కనీసం నాలుగు పాఠశాల సముదాయ సమావేశాలు, మండల, కేంద్రంలో నిర్వహించే ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశాలకు (నెలకు కనీసం రెండు) హాజరవడం.
- కార్యక్రమాల నిర్వహణతీరు, పిల్లల అభ్యసన స్థాయి మెరుగుదలకు, పనితీరు సూచికల ఆధారంగా తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలకు హాజరవడం, పిల్లల ప్రతిభను ప్రదర్శించేలా చూడడం. సమావేశ నిర్వహణ, మినిట్స్ రిజిష్టర్ నిర్వహణతీరును సమీక్షించడం, తగిన సలహాలు, సూచనలు అందించడం.
- మండలస్థాయి, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీలను ఏర్పాటుచేయడం. విద్యా సంవత్సరంలో కనీసం రెండుసార్లు మండల, జిల్లాస్థాయి మానిటరింగ్ నిర్వహించడం.
- DIET ప్రధానాచార్యుల ఆధ్వర్యంలో ఉపన్యాసకులతో అకడమిక్ సమావేశాలు ఏర్పాటు చేయడం. వారి సలహాలు, సూచనలు స్వీకరించడం.

## III. మూల్యాంకనం (Evaluation)

- విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనావేయడానికి, విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రారంభ పరీక్ష (Baseline Test) నిర్వహింపచేయడం. పాఠశాలల వారీగా జిల్లాస్థాయి నివేదికను రూపొందించడం - అందుబాటులో ఉంచుకోవడం.

❖ పాఠశాల / పాఠశాల సముదాయ స్థాయిలో ఉపాధ్యాయులే సొంతంగా సామర్థ్యాధారిత ప్రశ్నాపత్రాలు రూపొందించి, యూనిట్ పరీక్షలు (4), టర్మినల్ పరీక్షలు (3) నిర్వహించేలా చర్యలు తీసుకోవడం, నిర్వహణ తీరును సమీక్షించడం.

❖ విద్యా సంవత్సరాంతంలో బాహ్య మూల్యాంకనం (External Evaluation) నిర్వహించడం. పాఠశాలల వారీగా జిల్లాస్థాయి నివేదికను రూపొందించడం - అందుబాటులో ఉంచుకోవడం.

❖ ప్రారంభ పరీక్ష నివేదిక, బాహ్య మూల్యాంకనం నివేదికలను విశ్లేషించడం - ప్రగతిని సమీక్షించడం.

## IV. పరిశోధనలు (Researches)

❖ తరగతిగది బోధనాభ్యసన ప్రక్రియలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనడానికి ఉపాధ్యాయులచే చిట్టి పరిశోధనలు (Action Researches) నిర్వహింపజేయడం. పరిశోధన ఫలితాలను బహిర్గతపరచడం - ఉపాధ్యాయులకు ప్రేరణను కలిగించడం.

❖ సర్వశిక్షా అభియాన్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలు తీరుపై మరియు జిల్లాలో విద్యావిషయకమైన ప్రత్యేక సమస్యలను గుర్తించి DIET, B.Ed., IASE, Universities ద్వారా పరిశోధనలు నిర్వహింపచేయడం.

❖ పరిశోధనా ఫలితాలను క్రోడీకరించి సంగ్రహణం (Abstract) తయారు చేయడం.

## V. నిధులు (Grants)

❖ పాఠశాల గ్రాంటు, ఉపాధ్యాయ గ్రాంటు, పాఠశాల నిర్వహణ గ్రాంటు విద్యా సంవత్సర ప్రారంభంలోనే పాఠశాలలకు విడుదలయ్యేల చూడడం.

❖ మండల వనరుల కేంద్రాల గ్రాంటు, పాఠశాల సముదాయ గ్రాంటు సకాలంలో విడుదలయ్యేలా చూడడం.

- ❖ పాఠశాలలకు, పాఠశాల సముదాయాలకు మండల వనరుల కేంద్రాలకు విడుదలయిన గ్రాంటులన్నీ నిర్దేశించబడిన అంశాలకు సజావుగా వినియోగించేలా చూడడం.
- ❖ పాఠశాల, పాఠశాల సముదాయాలు, మండల వనరుల కేంద్ర సందర్శన సందర్భంగా గ్రాంటుల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వినియోగద్రవ్య పత్రాలను నిశితంగా పరిశీలించడం, సక్రమ వినియోగానికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం.

## VI. విద్యా విషయక అభివృద్ధి కార్యక్రమాలు (Academic Improvement Programmes)

- ❖ అమలులో ఉన్న అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలు, వినూత్న కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలయ్యేలా ప్రణాళికలు రూపొందించడం. అమలుకు చర్యలు తీసుకోవడం.
- ❖ మండల, జిల్లాస్థాయిలో వివిధ మేళాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం ప్రణాళికా బద్ధంగా వాటి నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవడం.
- ❖ పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడానికి Complex, Mandal, జిల్లాస్థాయిలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహింపచేయడం.
- ❖ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, ప్రయోగ నైపుణ్యాలు పెంపొందించడానికి సంచార విజ్ఞాన ప్రయోగశాలలు (Mobile Science Lab Vans) లక్ష్యాత్మకంగా పనిచేసేలా చూడడం.
- ❖ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు రూపకల్పన చేయడం, అమలయ్యేలా చర్యలు తీసుకోవడం.
- ❖ సబ్జెక్ట్ ఫోరమ్స్ / అకడమిక్ అసోసియేషన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం, సభ్యుల సేవలను వినియోగించుకోవడం.
- ❖ జిల్లాలో అమలయ్యే కంప్యూటర్ ఆధారిత అభ్యసన కార్యక్రమాల నిర్వహణ తీరు పర్యవేక్షించడం.

## VII. నివేదికల తయారి (Report Generation)

- ❖ శిక్షణా కార్యక్రమాల సమాచారాన్ని, డాక్యుమెంటేషన్లను, కోర్సు మూల్యాంకన పత్రాలను క్రోడీకరించి, విశ్లేషించి నివేదిక రూపొందించడం.
- ❖ మండల విద్యాధికారులు, మండల రిసోర్స్ పర్సన్‌లు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు సందర్శించిన పాఠశాలల నివేదికల - క్రోడీకరణ, విశ్లేషణ చేసి పాఠశాలల పనితీరు మెరుగుదలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సంబంధిత అధికారులకు తెలిపర్చడం.
- ❖ మండల మానిటరింగ్ సభ్యులు, జిల్లా మానిటరింగ్ సభ్యులు సందర్శించిన పాఠశాలల నివేదికలు క్రోడీకరణ - విశ్లేషణ - కార్యాచరణ ప్రణాళిక రూపొందించుట.
- ❖ ప్రారంభ పరీక్ష, టర్మినల్ పరీక్షల ఫలితాల విశ్లేషణ - కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన.
- ❖ పరిశోధనా ఫలితాలను కార్యక్రమాలు విజయవంతంగా అమలుపర్చుటకు వినియోగించుకొనుట.

## VIII. సమీక్షా సమావేశాలు (Review Meetings)

- ❖ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం ప్రతి నెల మండల విద్యాధికారులు నిర్వహించేలా చూడడం.
- ❖ జిల్లాస్థాయిలో మండల విద్యాధికారుల, డివిజనల్ స్థాయిలో మండల రిసోర్స్ పర్సన్‌ల సమీక్షా సమావేశాలు నిర్వహించడం.
- ❖ విద్యా సం॥లో కనీసం 10 రోజులు ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ స్థాయిలో సమావేశాలు నిర్వహించడం. ఎజెండాను ముందుగానే అందజేయడం.
- ❖ మండల, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులచే సమీక్షలు నిర్వహించడం.
- ❖ జిల్లా పరిశోధనా సలహా కమిటీ సభ్యులచే సమావేశాలు నిర్వహించడం.
- ❖ Tele Conference సమావేశాలు ప్రభావవంతంగా నిర్వహించుట.

## IX. ఇతరములు (Others)

- జిల్లా వార్షిక ప్రణాళిక తయారీలో ప్రాజెక్టు అధికారికి సహకరించడం.
- గుణాత్మక విద్యాప్రణాళిక తయారీకి Think – Tank సమావేశాలు ఏర్పాటుచేసి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం.
- ప్రతి నెల 30వ తేదీ లోగా మండల రిసోర్స్ పర్సన్లు, మండల విద్యాధికారుల రాబోయే నెల పర్యటన వివరాలు (Tentative Tour Programme) జిల్లా కార్యాలయానికి తెప్పించడం.
- ప్రతి నెల 30వ తేదీలోగా Tentative Tour Programmeని ప్రాజెక్టు అధికారికి అందజేసి ఆమోదం పొందడం.
- ప్రతి నెల 5వ తేదీ లోగా టూర్‌డైరీని ప్రాజెక్టు అధికారికి సమర్పించడం.
- రాష్ట్ర కార్యాలయానికి నిర్దేశిత తేదీలోగా నివేదికలు సమర్పించడం.
- ఉపాధ్యాయ శిక్షణలు, పిల్లల అభ్యసనాభివృద్ధికి సంబంధించిన Information Communication Technology material (ICT) రూపొందించుట. పాఠశాలలకు సరఫరా చేయుట.
- విందాం, నేర్చుకుందాం, ఇంటరాక్టివ్ రేడియో ఇన్‌స్ట్రక్షన్ కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవడం.
- ఇతర సెక్టోరల్ అధికారుల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించడం.
- సబ్జెక్టువారీగా జిల్లాలో విషయనిపుణుల వివరాలను సేకరించి ఒక విషయ నిపుణుల డైరెక్టరీని నిర్వహించాలి.